## ప్రపంచ భాషల్లో తెలుగు భాష గొప్పది




వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 23 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :04


# రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి





సిఎం కుర్చీ అనేది ప్రతిసారి వారసత్వంగా దక్కదు. టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎ-స్‌కు వరుసగా రెండుసార్లు చొప్పున ప్రజలు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలు మరో అవకాశం ఇస్తారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను గాలికి వదిలేయం. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టులు వృథాగా వదిలేసేది లేదు. 'గోదావరి నదీ జలాలలకు సంబంధించిన ప్రాజెక్టులను మనం ఈ పదేళ్లలో పూర్తి చేసుకుని 967 టిఎంసిలను వినియోగం లోకి తెచ్చుకుని ఉంటే ఈనాడు వరద జలాల విషయంలో కూడా వాటాలు అడిగే పరి-స్థితి ఉండేది. - సిఎం





వివరాలు మెయిన్‌లో...



## సమస్యల పరిష్కారానికే "మన వాడకు– మన నాయిని"

వివరాలు మెయిన్‌లో...



## అభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గం పరుగులు తీయాలి

వివరాలు మెయిన్‌లో...

## మారేడుగొండ చెరువులోకి దేవాదుల జలాలు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలో రామప్ప సరస్సు తర్వాత రెండో అతిపెద్ద చెరువు మారేడు గొండ చెరువులోకి ఆదివారం దేవాదుల లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేశారు. లక్ష్మీదేవి పేట, బూరుగుపేట, నర్సింగాపూర్, లక్ష్మిపురం, చక్రవర్తి పల్లి, గ్రామాలకు చెందిన రైతులు మారేడు గొండ చెరువు క్రింద రబీ వరి సాగు చేస్తున్నారు. మూడేళ్ల క్రితం చెరువు భారీ వర్షాలకు తెగిపోగా ఇటీవలే మరమ్మతులు చేపట్టారు. చెరువులో పూర్తిస్థాయి నీటిమట్టం లేకపోవడంతో రైతులు స్థానిక నాయకులు సమస్యను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడిన మంత్రి సీతక్క లిఫ్ట్ విడుదల చేసేలా సహకరించారు . దీంతో రబీవరి పంట కు నీటి ఇబ్బంది లేకుండా పంటలు పండించుకుంటామని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. దేవతల లిఫ్ట్ విడుదల చేసేందుకు సహకరించిన మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేద సారంగం, లక్ష్మీదేవి పేట సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరగని రాజయ్య, ముడిగే బంగారి, నడిగుట్ట సుదర్శన్, కేతిరి సారయ్య, చిలుక కుమార్, తాళ్ల పెల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 11 కెవి విద్యుత్ వైర్ తెగి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** 11 కెవి విద్యుత్ వైర్ తెగి, వ్యక్తి మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు 11కెవి విద్యుత్ వైర్ తెగి, స్తంభంపై ఇతర వైర్ల పై పడింది.. దీనితో ఇంటి దగ్గర పిండి మిషన్ నడిపిస్తున్న శ్రీరామోజు వెంకటేశ్వర్లు కరెంట్ షాక్కు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు వెంకటేశ్వర్లకు భార్య, ఇద్దరు కుమారులు రమేష్, సురేష్ ఉన్నారు. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## ఆధ్యాత్మిక చింతనతో సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/నెక్కొండ:**ఆధ్యాత్మిక చింతనతో మానసిక వికాసం, సమాజ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. నెక్కొండల మండల కేంద్రంలని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రాకార నిర్మాణం, ముఖ ద్వార శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఉద్యోగాలు, వ్యాపారాలు, వివిధ బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నప్పటికి ఆధ్మాత్మిక కార్యక్రమాలో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత, ఆత్మకు ఆనందం లభిస్తాయని తెలిపారు. వ్యక్తిగత సామర్ధ్యాలకు దైవానుగ్రహం తోడైతే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తి, విశ్వాసం, సమిష్టి కృషి కలిసినప్పుడే గ్రామాభివృద్ధి సుసాధ్యం అవుతుందని ఈ శంకుస్థాపన కార్యక్రమం సందేశమిచ్చింది.

# 70 ఏళ్ల వేడుకలో పాల్గొనే పూర్వ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు పిలుపు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మార్చి 29వ తేదీ ఆదివారం రోజున వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించబడుతున్న 70 ఏళ్ల పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి పూర్వ విద్యార్థి తప్పనిసరిగా పాల్గొని, కళాశాలలో చదివిన రోజుల మధురస్మృతులను స్మరించుకునే ఈ అరుదైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మార్చి 29న జరిగే వేడుకల్లో పాల్గొనదలచిన పూర్వ విద్యార్థులు వెంటనే క్రింది బ్యాంకు ఖాతాలో రూ.1,000 (వెయ్యి రూపాయలు) నమోదు రుసుము జమ చేసి తమ పూర్తి వివరాలను తెలియజేయాలని కోరారు.ఖాతా నెంబర్ 62052476227,ఖాతా పేరు పూర్వ విద్యార్థుల సంఘం, వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఎంజీఎం వరంగల్‌లో జమ చేసిన అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం రిజిస్ట్రేషన్, అకౌంట్స్ నిర్వహణ బాధ్యులు సంఘం కోశాధికారి ఆనంద్ కుమార్ , టి.ఎన్. స్వామి, వసంత్ కుమార్ లకు వివరాలు తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి కోసం రూ.10,000 విరాళం అందించిన 1965 బ్యాచ్ పూర్వ విద్యార్థి ఎం. మల్లారెడ్డి గారిని సమావేశంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్‌తో పాటు సంఘం సీనియర్ నాయకులు ప్రకాష్, ఉదయభాస్కర్, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, శ్యామ్, ఉమేందర్, ఉదయ్ భాస్కర్, శ్రీనివాసులు, శశి, కుమార్, ఉషా కిరణ్, కార్తీక్, కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రజక కుటుంబానికి జెఏసి అండ



సిద్ది రమేష్ యాదవ్

**ప్రజాపక్షం / చెన్నూర్ :**నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మృతి చెందడం అత్యంత అమానుషమని తెలంగాణ బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఏసి నాయకులు సిద్ది రమేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన సమాజాన్ని కలిచివేసే విధంగా ఉందని, కుల అహంకారంతో అమాయకులపై దాడులు చేయడం అనాగరిక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ జెఏసి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులను కాపాడే ప్రయత్నం చేసినా లేదా పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి వ్యవహారాన్ని పక్కదారి పట్టించినా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఒక కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. పసిపాప మృతి ఘటనపై న్యాయ విచారణ జరిపి ప్రభుత్వం బాధ్యులను శిక్షించాలని, అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాలను సహించేది లేదని స్పష్టం చేశారు.

## వరంగల్ వాసికి అత్యుత్తమ పీహెచ్ డీ డాక్టరేట్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్డు కు చెందిన సాధారణ ఆర్టీసీ డ్రైవర్ కూతురికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ప్రధానం చేసింది. వరంగల్ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్డులో గల సంతోషిమాత కాలనీకి చెందిన ఇటికాల లింగయ్య కూతురు ఇటికాల అనూష వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ చేసి గౌరవ డాక్టరేట్ ను పొందింది. ఆదివారం హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా స్నాతనోత్సవం 2026 వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి అల్దాస్ జానయ్య అధ్యక్షత వహించారు. ఇటికాల అనూష పత్తి విభాగంలో వర్షాధార పత్తి పంటలు సవాళ్లు లాభాలు అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ డాక్టరేట్ అందించింది. ఈ డాక్టరేట్ ను అమెరికా కార్నిల్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అంతర్జాతీయ వ్యవసాయరంగా నిపుణుడు ప్రభు పింగాలి ముఖ్యఅతిథిగా హాజరై డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుండి జన్మించిన తాను గౌరవ డాక్టరేట్ అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. వ్యవసాయంలో నూతన విధానాలు సాగుకు సాంకేతికతను జోడించి అధిక దిగుబడి నాణ్యమైన పంటలు అందించడమే లక్ష్యంగా తాము పరిశోధనలు చేశామని ఆ పరిశోధనలు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని పరిశోధనలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తన డాక్టరేట్ కు సహకరించిన ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగ రాఘవరెడ్డి



**ప్రజాపక్షం /వేలేరు :** స్వయం ఉపాధితో ఆదర్శవంతమైన జీవితాన్ని గడపడమేకాకుండా ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఉన్నతస్థితిలో కొనసాగాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగ రాఘవరెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలో ప్రొ,జోడుముంతల దీపసంపత్ లకు చెందిన శ్రీవల్లీ జిరాక్స్ అండ్ ఆన్‌లైన్ సర్వీసెస్ షాపును ప్రారంబించారు.ఈసంధర్భంగా జంగ రాఘవరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో స్వయం ఉపాధితో ఆదర్శవంతమైన జీవితాలను గడుపుతూ ఆర్ధికంగా ఉన్నతశిఖలను అధిరోహించి ఇతరులకు మార్గదర్శంగా జీవించడమేకాకుండా ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న తరుణంలో జోడుముంతల దీపసంపత్‌లు కూడా అంచెలుఅంచెలుగా ఎదిగిఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

**శక్తి కళ్యాణ్ మెడికల్ అండ్ వెటర్నరీ స్టోర్స్ ప్రారంభం**

వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ సమీపంలో ప్రొ,బొల్లెపల్లి భవ్యశ్రీనివాస్‌లకు చెందిన శక్తి కళ్యాణ్ మెడికల్ ఆండ్ వెటర్నరీ స్టోర్స్ ను గ్రామమాజీసర్పంచ్ కాయిత మాధవరెడ్డి,మాజీఉపసర్పంచ్ సద్దాంహుసేన్,పిన్నింటి తిరుపతిరెడ్డి,సూత్రపు సంపత్ తదితరులు హాజరై ఆదివారం ప్రారంబించారు.ఈసంధర్భంగా ప్రొ,శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలకు మెడిసిన్ అందుబాటులో ఉండడమేకాకుండా అర్హులైన వైద్యులచే నాణ్యమైన చికిత్సను అందించడం జరుగుతోందని తెలిపారు.కార్యక్రమాలలో సర్పంచ్‌లు కూరపాటి అశోక్,జోడుముంతల కిరణ్,జోడుముంతల రమేష్,కత్తి సంపత్,తాటికొండ ప్రసాద్,లక్ష్మణ్‌నాయక్,అర్చకులు వీరన్న,సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు డ్రైవర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా ఓన్ ప్లేట్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాసరావు హాజరయ్యారు, యూనియన్ గౌరవాధ్యక్షులు శంకర్, యూనియన్ అధ్యక్షులు పల్లెర్ల యాకూబ్ అతిథులుగా పాల్గొని డ్రైవర్లకు ఐడి కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ సీతా రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని, ఈ వృత్తిలో సమయపాలనకు పరిమితులు ఉండవని తెలిపారు. డ్రైవర్లు అందరూ క్రమశిక్షణతో తమ వృత్తిని కొనసాగిస్తూ, ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని, అవసరమైన సమయంలో రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. సమాజానికి సేవ చేసే కార్యక్రమాలలో డ్రైవర్ సంఘాలు ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ కమిటీ సభ్యులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన ఆర్టిఐ కమిషనర్ పివి శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఆర్టిఐ కమిషనర్ పివి శ్రీనివాసరావు సందర్శించారు.ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ రామలింగేశ్వర స్వామికి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టూరిజం గ్రేడ్ గోరంటాల విజయ్ కుమార్ రామప్ప శిల్ప సంపద చరిత్ర గురించి వివరించారు. వారి వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన షైన్ సంబరాలు

**ప్రజాపక్షం/ హనుమకొండ టౌన్ :** హనుమకొండ బాలసముద్రంలో గల షైన్ ప్రాథమిక పాఠశాలలో రంగ మంచ్ వార్షికోత్సవ సంబరాలు అంబరాన్ని తాకేలా కాళోజి కళాక్షేత్రం లో నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గ్రూప్1 ఆఫీసర్ శ్రీజ పాల్గొన్ని విద్యార్థుల ప్రతిభను, దాన్ని ప్రోత్సహించిన యాజమాన్యాన్ని ప్రశంసించారు. తాను షైన్ విద్యార్థిని కావడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. గెస్ట్ ఆఫ్ ఆనర్ వీరయ్య, రాజేందర్, శ్రీరాములు లింగయ్య, ఐఐటి ముంబై కిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం దీపప్రజ్వలనతో ప్రారంభమై, విద్యార్థులు నృత్యం, గానం, నాటికల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉత్సాహకరమైన గేమ్ షోలు వారి పిల్లలతో ప్రదర్శించే అవకాశాన్ని కల్పించారు.కార్యక్రమం కృతజ్ఞత ప్రసంగంతో ముగిసింది. ఈ వార్షికోత్సవం పాఠశాలకు మరో విజయవంతమైన ఘట్టంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో షైన్ పాఠశాలల ఛైర్ పర్సన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్ ఆరూరి కవిత, ప్రైమరి స్కూల్స్ కరెస్పాండెంట్ రమ, ప్రిన్సిపల్ సబిత, షైన్ ఇతర బ్రాంచీల ప్రిన్సిపల్స్ , కాలేజీ ప్రిన్సిపల్స్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శవయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**మండలంలోని, బండ్ల గూడెం గ్రామానికి చెందిన, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దేవి నర్సిరెడ్డి, మృతిచెందగా, ఆదివారం, స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఆయన మృతదేహానికి పూలమాలవేసి, ఉద్యమ నమస్సుమాంజలు, తెలిపి, కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. శవయాత్రలో, పాల్గొని నర్సిరెడ్డి కూతుర్లకు, మనోధైర్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో, భార్య సుజాత, కుమార్తెలు, జ్యోతి, అనిత, చల్లా వెంకట్ రెడ్డి, ఉడుగుల భాగ్యలక్ష్మి, పెంతల్ల మైపాల్, ఎలేందర్ రెడ్డి, నల్ల నర్సయ్య, ముసుకు ఎలేందర్, ఎన్న ముపేందర్ రెడ్డి, ఏదునూరి అంజయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## నరసింహుని సేవలో డిసిపి అనురాధ దంపతులు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలోని మల్లూరులో వెలసిన శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయానికి హైదరాబాద్ ఎల్బి నగర్ జోన్ డిసిపి అనురాధ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత చింతామణి జలపాతం మహిమలు వివరించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రలుఆలయ అర్చకులు అనురాధ దంపతులకు అందచేసారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను కలిసిన అడ్వకేట్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి మున్సిపల్ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అంబాల శ్రీనివాస్ లను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ వేషాల అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ, నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలన సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసిన ప్రగతి శ్రీపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర ఐటీ శాఖా మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామంలో జరిగిన ఓ ప్రయివేటు కార్యక్రమానికి మంత్రి హాజరవగా చైర్ పర్సన్ దంపతులు ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపి ప్రజా మన్ననలు పొందేలా పాలన కొనసాగించాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## పట్టణాభివృద్ధికి భవన నిర్మాణ కార్మికులు కృషి

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్



**ప్రజాపక్షం/తొర్రూరు:** పట్టణ అభివృద్ధికి భవన నిర్మాణ కార్మిక యూనియన్ సంఘం కార్మికులు కృషి చేయాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ అన్నారు. నూతనంగా ఎన్నికైన తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్‌ను ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిల సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సోమ హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి మార్క అరుణ్‌కుమార్, కోశాధికారి బైస నవీన్, ఉపాధ్యక్షులు మొగిలి మల్లేశం, గౌరవ సలహాదారులు సోమ మల్లేశ్, వేముల మురళి, బండి రాజబాబు, బైస సోమనర్సయ్య, పెద్ది మధు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**దాదాపు 18 ఏండ్ల తరువాత వారంతా ఒకచోట కలిశారు.ఒకరి నొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు.స్కూల్లో చదువుకున్న చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ప్రస్తుత కుటుంబ స్థితిగతులను తెలుసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు.నాటి విద్యార్థుల ఆపూర్వ సమ్మేళనానికి నర్సింహులపేట హైస్కూల్ వేదికగా మారింది.ఈ స్కూల్లో 20072008లో టెన్త్ చదివిన విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగింది.ఆనంతరం మృతి చెందిన తమ స్నేహితులను,గురువులకు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో మల్లారెడ్డి,వెంకట్‌రెడ్డి,బండ శ్రీనివాస్,అన్వర్,పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## కాళీమాత ఆలయానికి విరాళాలు సేకరణ

### జలాల్ పూర్ సర్పంచ్ కృష్ణ



**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మన్నేవారి జలాల్ పూర్ గ్రామం లోని అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి రథయాత్ర చేయడం మొదలు పెట్టడం జరిగింది. కాళీ మాత గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరు విరాళాలు ఇచ్చేందుకు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ కృష్ణ అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నేవారి జలాల్ పూర్ గ్రామ శివారులో కాళీమాత దేవాలయా నిర్మాణానికి గ్రామంలో పురవీధుల గుండ తిరుగుతూ విరాళాలు సేకరిస్తున్నారని తెలిపారు. కాళీ మాత గుడి నిర్మాణానికి గ్రామస్తుల సహకారం అందించాలని ఆయన కోరారు ఈ నిర్మాణం పూర్తి కావడానికి గ్రామస్తుల సహకారం ఎంత అవసరమని ఆయన అన్నారు. అనంతరం అమ్మవారికి గ్రామస్తులు, దేవాలయం కమిటీ సభ్యులు, యువకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, కాళికామాత యువస్థాపకుడు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు రామారావు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు సుదర్శన్, వెంకటేష్, సిద్ధిరాములు, బంగారు రాజ్, అక్షయ్, శేఖర్, నవనీత, గాయత్రి, యువకులు పాల్గొన్నారు.

## 27న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహిరంగ సభ

**ప్రజాపక్షం/నర్సంపేట :** కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావానికి 100 సంవత్సరాల సందర్భంగా ఫిబ్రవరి 27న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925లో కమ్యూనిస్టు పార్టీ తన మొదటి మహాసభను జరుపుకొని నేటికీ వందేళ్లు పూర్తి అయ్యాయని, దేశాన్ని బ్రిటిష్ వలస పాలకులు, స్థానిక రాజులు వచ్చి నిరంకుశంగా పరిపాలన సాగిస్తున్నప్పుడు ఈ కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు ఎర్రజన్నాగా పరిచయం అయిందన్నారు. దేశానికి బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్రం స్వేచ్ఛ కావాలని నినదించింది తదనంతర కాలంలో పార్టీ దున్నేవానికి భూమి అనే విప్లవకరణ నినాదాలు ఇచ్చి సమాజ మౌలిక మార్పులో కీలక అంశంగా ఉన్నటువంటి భూమి సమస్యను తన పార్టీ ఏజెండాగా చేసుకొని ప్రజలను కోసం పోరాటాలలోకి దింపి అసంఖ్యాక విజయాలు సాధించడం జరిగింది. నూనుగు మీసాల వయసులోనే కాలంలోనే కమ్యూనిస్టు పార్టీ అనేక నిర్బంధాలకి గురి రావడం అనేక కుట్ర కేసులకు బలి కావడం జరిగిందన్నారు. బ్రిటిష్ వలస పాలకుల కాలంలోనే బొంబాయి నగరాలలో వెలిసిన పారిశ్రామిక కేంద్రాలలో పనిచేస్తున్న కార్మిక హక్కుల కోసం కమ్యూనిస్టులు తీవ్రంగా పోరాటాలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా నాయకులు భోగి సారంగపాణి, డివిజన్ నాయకులు సాంబన్న, వెంకన్న, ఐఎఫ్టియు డివిజన్ కార్యదర్శి గొర్రె ప్రదీప్, రవికుమార్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**హన్మకొండలోని కోడెం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వివాహా వేడుకలో నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు మినకంటి ప్రకాష్ రావు కుమార్తె గుంటుపల్లి కవిత విజయ్ దంపతుల కుమార్తె వివాహానికి హాజరైన ఎంఎల్ఏ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, వధూవరులను సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, తాల్లూరి నర్సింహస్వామి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, గరికపాటి కృష్ణారావు, మెట్టు నరసింహారెడ్డి, మొవ్వ వెంకటేశ్వర రెడ్డి, సుబ్బారెడ్డి, నేతుల సారంగపాణి, నరేష్, గరికపాటి శ్రీనివాసరావు, గట్ల వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ఆదివార సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్ కి ఆయల ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మోత్కూరి మయూరి రామేశ్వర్‌రావు, అనంతుల శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తమన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ ఆశీర్వచన మడపంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో జబర్దస్ట్ రాకింగ్ రాకేష్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రోజు ఆదివారం కూడా కావడంతో భక్తులు అమ్మవారికి దర్శనానికి పోటెత్తారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1993...94 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు గోపాలచారి, సారయ్యలను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠోబా, గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్, ఉప సర్పంచ్ చిన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవవ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో 24వ వార్షిక బ్రహ్మోత్సవాలను వికాస తరంగిణి శాఖ, ఆలయ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా వేదమంత్రోచ్ఛారణల నడుమ స్థానాచార్యులు ఓలేటి యాదగిరాచార్యులు, ఆలయ అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు, ఓలేటి గీతాచార్యులు అంగరంగ వైభవంగా వేడుకలను చేపట్టారు. ఈ కల్యాణ వేడుకలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, పాద ప్రక్షాళన, మధుపర్కం, యజ్ఞోపవిత ధారణ, జీలకర్ర బెల్లం, మాంగళ్యసూత్ర ధారణ, తలంబ్రాలు, మాల సమర్పణ వంటి పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఆలయ కమిటీ సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పరకాల ఎమ్మెల్యే రేవూరు ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 20262027 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకై రూపొందించిన కళాశాల వాల్ పోస్టర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ప్రభు త్వ విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి సాధించినదని, ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుంది అన్నారు.ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత చదువులు పూర్తి చేసిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని అన్నా రు.పరకాల పట్టణ కేంద్రంలో నూతన ప్రభుత్వా డిగ్రీ కళాశాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభించబోతున్నామన్నారు.విద్యార్థు లు ప్రభుత్వ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా అన్నారు.

## 50 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

**ప్రజాపక్షం/ఆర్మూర్ ః** విద్యాబుద్దులు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత ఒకేచోట అపూర్వ కలయిక. ఆర్మూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ (బాలుర)లో 197576 లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలిసారు. పట్టణంలోని క్షత్రియ మినీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 50 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట కలిసి పాత రోజులోల జరిగిన విద్యాభ్యాసంపై చర్చించుకున్నారు. ఆ రోజుల్లోకి క్రమశిక్షణ, గురువులు పట్ల గౌరవ భావం తదితర అంశాలు మాట్లాడుకున్నారు. ఆ రోజుల్లో హైయర్ సెకండరీ చదువుకుంటే సమాజంలోని గౌరవాన్ని తెలిపారు. కుటుంబాల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ పూర్వ విద్యార్థుల్లో అనేక మంది ఉన్నత ఉద్యోగాలు సాధించి పదవి విరమణ చేశారు. కాబట్టి ప్రస్తుతం ఏం చేస్తున్నారన్న విషయాలను స్నేహితులతో పంచుకున్నారు. ఒకరి కష్టసుఖాలు మరొకరు తెలుసుకున్నారు. 50 ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులందరూ ఒకే చోట కలిసి సహపంక్తి భోజనం చేసి ఆనందంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ సమ్మేళనంలో 30 మంది పూర్వ విద్యార్థులు కలిసి ఆ రోజుల్లో విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు శంకరయ్య, సుధాకర్, మార్కండేయ, రవీంద్ర, మోహన్‌లను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఇక శేషజీవితాన్ని సమాజ సేవ కార్యక్రమాలు చేయడానికి నిర్ణయించుకున్నట్లు చెప్పారు.



# విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యం

### అభ్యాస అకాడమీ చైర్మన్ డాక్టర్ ఫణి పవన్ శాస్త్ర



**ప్రజాపక్షం / గజ్వేల్:** గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా ఈ అభ్యాస అకాడమీ దృష్టి సారించినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ ఫణి పవన్ శాస్త్ర పేర్కొన్నారు. గజ్వేల్ లో ఆదివారం జిడిఆర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన లేవల్ 2 ప్రతిభా పరీక్షలకు విశేష స్పందన లభించగా, ఇందుకు ఈ అభ్యాస అకాడమీ అనుబంధ పాఠశాలలు దృష్టి సారించినట్లు చెప్పారు. రెండు దశల్లో ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తుండగా, తొలి దశలో రాష్ట్రంలోని 275 అనుబంధ పాఠశాలల్లో నిర్వహించి 25 వేలకు పైగా విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ ప్రతి తరగతి నుండి 1, 2, 3 ర్యాంకులు సాధించిన 12 వేలకు పైగా విద్యార్థులకు రెండవ దశ ప్రతిభా పరీక్షలను రాష్ట్రంలోని 15 కేంద్రాల్లో ఏక కాలంలో కే సాట్ ఒలంపియాడ్ ఓఎంఆర్ విధానంలో నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే రెండవ దశలో రాష్ట్ర స్థాయిలో 1, 2, 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాద్ లో 12వ అభ్యాసోత్సవ్ నిర్వహించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ఈ అభ్యాస్ అకాడమీ తెలంగాణ ప్రాంత సీఈఓ మణికంఠ పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక నైపుణ్యం, తార్కిక ఆలోచనను ప్రోత్సహించడం లక్ష్యమని వారు వివరించారు.

# గజ్వేల్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం

### మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింగరావు



**ప్రజాపక్షం / గజ్వేల్:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగరావు దంపతులను ఆదివారం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ, మున్సిపల్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు ఆశీస్సులతో మున్సిపల్ ప్రజలు, ముఖ్యంగా 17వ వార్డు ఓటర్ల దీవెనలతో మెజారిటీతో గెలిచినందుకు వారు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో వైస్ చైర్మన్ అవకాశం కల్పించిన మాజీ మంత్రి హరీష్ రావుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో గజ్వేల్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, ఈ సంతోషకరమైన సమయంలో తమను ప్రత్యేకంగా సన్మానించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమరేందర్ రావు, వెంకట్ రెడ్డి, రవి, సురేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రామాయంపేటకు అవార్డుల పంట



**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రజలకు సేవలందించడంలో చేసిన కృషికి రామాయంపేట లయన్స్ క్లబ్‌కు అవార్డులు పంటలు పండాయి. సేవయే పరమవాదిగా 1990లో లయన్స్ క్లబ్ రామాయంపేటలో స్థాపించబడి గత 36 సంవత్సరాలుగా అర్హులైన వారికి తమదైన శైలిలో సేవలు అందిస్తువస్తుంది. శనివారం సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్‌లో జరిగిన ఎంపవర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎక్సలెంట్ రక్తదాన శిబిరాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటడం, ఆరోగ్య శిబిరం నిర్వహణ ఉచిత మదుమేహ్ వ్యాది నిర్మూలనకు కృషి అలాగే ఉత్తమ పత్రికా సంబందాలకు గాను ఐదు ఉత్తమ అవార్డులను 20242025 సంవత్సరానికి లయన్స్ జిల్లా 320డి చేతుల మీదుగా క్లబ్ కార్యదర్శి పొడేండ్ల లక్ష్మణ్‌యాదవ్ , జిల్లా కార్యదర్శి ఏలేటి రాజశేఖర్‌రెడ్డిలకు ప్రదానం చేశారు. గడిచిన సంవత్సరంలో లయన్స్ క్లబ్ రామాయంపేట ఉత్తమ సేవలను నిర్వహించడానికి కృషి చేసిన లయన్ పొడేండ్ల లక్ష్మణ్‌యాదవ్‌కు ఎక్సలెంట్ కార్యదర్శిగా, రక్త అవయవదానాలకు అవగాహన కల్పించిన జిల్లా కార్యదర్శి ఏలేటి రాజశేఖర్‌రెడ్డికి ఎక్సలెంట్ జిల్లా కార్యదర్శిగా, రీజియన్‌లో వివిద సేవా కార్యక్రమాల నిర్వహనకు టి. శేషాచారికి ఉత్తమ రీజియన్ కార్యదర్శిగా వ్యక్తిగత అవార్డులను అందజేసినట్లు లయన్స్ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా లయన్స్ ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న రామాయంపేట క్లబ్‌ను ఆయన అభినందించారు.శ్యాంకుమార్, సూర్యరాజ్, ఓబుల్‌రెడ్డిలతో పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి రానివ్వం..

### మాజీ జెడ్‌పిటీసీ పబ్బమహేశ్‌గుప్తా



**ప్రజాపక్షం/శివ్వంపేట :** తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎస్సీ కాలనీకి బోరు బావి తవ్వించడం జరిగిందని శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. ఇటీవలే జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు 11వ వార్డులో నీటి సమస్య పరిష్కారం కోసం మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా ఆదివారం తన స్వంతంగా బోరును వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో శివ్వంపేట ప్రజల అవసరాలకు తాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో మంచి నీటి బోరును వేయించడం జరిగిందని అన్నారు. సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రామస్థులకు ఇచ్చిన హామీల అమలుకు అడిగిన వెంటనే కాదనకుండా తన సొంతంగా మంచినీటి బోర్లను వేయిస్తున్న మాజీ జడ్పీటీసీ మహేశ్‌గుప్తాకు గ్రామస్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశ్, గ్రామకమిటి అద్యక్షులు లక్ష్మి నర్సయ్య, వార్డుసభ్యులు రెడ్డిపల్లి స్వరూపఅశోక్, మియ్యడి ముత్యాలు, పెద్దగౌని శ్రీనివాస్‌గౌడ్, శేరిపల్లి నరేష్, కొవూరి యాదగిరి, పెద్దకోళ్ల విక్రం, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామాగౌడ్, వంజరి కొండల్, కోవూరి వెంకటేశ్, మియ్యడి సింహం, పంబళ్ల సంతోష్, కుంట రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా నరసింహస్వామికి బోనాలు



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామంలో నరసింహ స్వామి ఆలయం వద్ద పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున స్వామివారికి ఘనంగా బోనాలు నిర్వహించారు. శివసత్తుల నాట్యాలతో భాజా భజంత్రీలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుంజరి ప్రవీణ్ మాజీ సర్పంచ్ సంజీవులు ఆలయ పూజారి నర్సింలు, గ్రామ ప్రముఖులు మాజీ ఉపసర్పంచ్ సత్య గౌడ్, సుధాకర్, నాగరాజ్, గ్రామ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారం తొలగించాలని గ్రామ ప్రజలు వినతి

### వర్షాలు పడితే చాలు ఊరిలో ఉండని పరిస్థితి



**ప్రజాపక్షం/రేగోడు:** మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలో నిదోసపల్లి గ్రామ శివారులో గత సంవత్సరాలుగా కోళ్ల ఫారం ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో మురికి కంపు భరించలేక వర్షాకాలంలో అయితే ఎక్కడ చూసినా ఈగలే ఉంటాయని గ్రామంలో ఏలాంటి ఫంక్షన్ చేసుకోవాలటే ఇబ్బందికరంగా ఉందని దినివల్ల గ్రామంలో వాంతులు విరోచనాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులకు దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లన ఫలితం లేకపోయిందని దోసపల్లి సర్పంచ్ అమర సింహారెడ్డి అన్నారు వర్షాకాలం వస్తే చాలు ఎక్కడ చూసిన ఈగలే మురికి కంపు వస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి కోళ్ల ఫారం తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ రాహుల్ రాజ్ రాక

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నేడే నిజాంపేట మండల ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి మన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కాబోతున్నారు కాబట్టి మండలంలో ఉన్న ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత తహాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చును జిల్లా కేంద్రంలో ప్రజావాణి కి వెళ్లే బదులు మండల కేంద్రంలో నిర్వహించబోయే సోమవారం ప్రజావాణికి గౌరవ కలెక్టర్ హాజరవుతున్నందున సమస్యలు ఉన్నవారు తహాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తులు ఇవ్వగలరు.

## ఇంటర్ పరీక్ష పత్రాల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

**ప్రజాపక్షం/బోధన్ః** బోధన్ పోలీస్ స్టేషన్ లోని ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల స్ట్రాంగ్ రూమ్ ను ఆదివారం ఆకస్మికంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి టి. రవి కుమార్ పరిశీలించారు. పశ్న పత్రాలను భద్రపరిచిన గదిని కూడ ఆకస్మికంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యశాఖ అదికారి రవి కుమార్ పరిశీలించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలుపకడ్బందిగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు, డిపార్మెంటల్ ఆఫీసర్‌లకు తగు సలహాలు, సూచనలు అందించారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని ఆదేశించారు.